
www.vishalabharati.com
epaper.vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
17 అక్టోబర్ 2025
సంపుటి:3 సంచిక: 289

# విశాల భారతి


తెలుగు దినపత్రిక











# నిన్న మల్లోజుల..
# నేడు ఆశన్న
## మావోయిస్టుల లొంగుబాటు పరంపర

- మల్లోజుల వేణుగోపాల్ రావు లొంగిపోయారు
- అలియాస్ ఆశన్న కూడా లొంగుబాటు
- చంద్రబాబు, మాధవరెడ్డిలపై దాడుల్లో కీలక పాత్ర
- ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్ సమక్షంలో
- మొత్తం 140 మంది మావోయిస్టులు
- 70కి పైగా ఆయుధాలు ఉన్నట్లు సమాచారం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మావోయిస్టు ఉద్యమానికి పెను విఘాతం తగిలింది. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, అగ్రనేత తక్కళ్ళపల్లి వాసు దేవరావు అలియాస్ ఆశన్న పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు అధికారిక వర్గాలు ప్రకటించాయి. మరో కీలక నేత మల్లోజుల వేణుగోపాల్ రావు (అభయ్) లొంగిపోయిన 24 గంటల్లోపే ఈ పరిణామం చోటుచేసుకోవడం సంచలనం సృష్టిస్తోంది. ఈ వరుస లొంగుబాట్లు మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బుధవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట అభయ్ లొంగిపోగా, అదే రోజు ఛత్తీస్‌గఢ్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా 78 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారు. సుక్మా జిల్లాలో 27 మంది, కాంకేర్ జిల్లాలో 50 మంది అజ్ఞాతం వీడారు. వీరిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన కీలక నేతలు రాజమన్ మండావి, రాజు సలామ్ కూడా ఉన్నారు. కాంకేర్‌లో లొంగిపోయిన వారు ఏకే 47 రైఫిల్స్‌తో సహా 17 ఆయుధాలను పోలీసులకు అప్పగించారు.

ఆశన్న లొంగుబాటుకు ముందు నుంచే శాంతి చర్చల వైపు మొగ్గు చూపుతున్నట్లు సంకేతాలు ఇచ్చారు. నార్త్ వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌చార్జ్‌గా ఆయన పలు లేఖలు విడుదల చేశారు.

మిగతా 2లో..

# డేంజర్ జోన్‌లో బీసీ మంత్రి కొండా

- వివాదాల్లో మంత్రి కొండా సురేఖ
- ఓఎస్‌డీ అరెస్ట్ అడ్డుకున్నారు
- సహచర మంత్రులతో విభేదాలు
- సీఎం రేవంత్ రెడ్డిపై ఆరోపణలు
- కేబినెట్ మీటింగ్‌కు గైర్హాజరయ్యారు
- మంత్రివర్గం తప్పిస్తారనే ప్రచారం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ కేబినెట్‌లో మొదటి నుంచి కొండా సురేఖ వివాదాలు ఎదుర్కొంటునే ఉన్నారు. మరోవైపు సహచర మంత్రులతో విభేదాలు. ఇంకోవైపు కాంట్రవర్సీ కామెంట్స్‌లో నిత్యం వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. తాజాగా ఓఎస్‌డీ తొలగింపు

మిగతా 2లో..

# ప్రజా పాలన సంబురాలు

- తెలంగాణ కేబినెట్ సమావేశం
- ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు
- డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహణ
- ఏర్పాట్లపై కేబినెట్ సబ్ కమిటీ
- 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- మెట్రో స్వాధీనంపై తుది నిర్ణయం
- కృష్ణా-వికారాబాద్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో గురువారం జరిగిన కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ వానాకాలంలో 1.48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. దేశంలోనే ఇది రికార్డు స్థాయి ఉత్పత్తి. ఇందులో రాష్ట్రంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌరసరఫరాల విభాగం అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు అంగీకరించింది.. మరో 15 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. వానకాలం సీజన్లో పండించిన ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పౌర సరఫరాల శాఖ, రవాణా శాఖ సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా

మిగతా 2లో..




# సర్కార్‌కు ఎదురుదెబ్బ

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ
- ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్
- న్యాయస్థానం గురువారం కొట్టేసింది
- 50 శాతం దాటడం రాజ్యాంగ విరుద్ధం
- ఎన్నిల నిర్వహణకు బ్రేక్ పడింది
- పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లొచ్చు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. ఈ కేసు విచారణ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది కావాలనుకుంటే పాత రిజర్వేషన్లపై ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది.అంతేకాదు రిజర్వేషన్లు 50 శాతం దాటడం రాజ్యాంగ విరుద్ధం అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. హైకోర్టులో తదుపరి విచారణ కొనసాగుతుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోపై సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి చుక్కెదురు అయ్యింది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో..

# వికసిత్ భారత్ కేంద్రంగా ఏపీ

- కర్నూలులో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం
- శ్రీశైల మల్లిఖార్జున స్వామి దర్శనం
- విజన్ ఉన్న లీడర్లు చంద్రబాబు, పవన్
- ఆంధ్రప్రదేశ్ శాస్త్రసాంకేతికంగా అభివృద్ధి
- పరిశ్రమలను బలోపేతం చేస్తాము
- శ్రీకాకుళం -ఆంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్




**స్టేట్ బ్యూరో, విశాలభారతి:**

కర్నూలులో గురువారం నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. ద్వాదశజ్యోతిర్లింగాలలో మొదటిది గుజరాత్ సోమనాథ్ ఆలయం ఉందని, తాను అక్కడే పుట్టానని మోడీ గుర్తుచేసుకున్నారు. రెండో జ్యోతిర్లింగం శ్రీశైల మల్లిఖార్జున స్వామిది ఇప్పుడు ఇక్కడికి వచ్చి ఆయన ఆశీర్వచనాలు తీసుకున్నానని తెలిపారు. ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని కూడా దర్శించి ఆయనకు అల్లమ్మ ప్రభు, అక్కమహాదేవి లాంటి శివభక్తులకు ప్రణామాలు తెలిపినట్లు వెల్లడించారు. ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి లాంటి ధీరులకు

మిగతా 2లో..

# ఎవరీ సుమంత్..?

- మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్
- రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశం
- సిమెంటు కం పెనీలకు బెదిరింపులు
- ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది
- తొలగిస్తూ పీసీబీ కార్యదర్శి ఆదేశాలు
- దీంతో ఎవరీ సుమంత్ అనే చర్చ
- కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగిగా నియామకం



2




## రాష్ట్రంలో కొత్త వ్యవసాయ
# కళాశాలలు

- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం
- కొత్త వ్యవసాయ కళాశాలలు నిర్మాణం
- రాష్ట్ర మంత్రులంతా ఏకాభిప్రాయం
- ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ప్రారంభం

2

## వెనకడుగు వేసే
# ప్రసక్తే లేదు

- స్థానిక సంస్థల ఎన్నికలు
- బీసీ రిజర్వేషన్ల అంశం
- టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- బీసీ జేఏసీ బంద్‌కు మద్దతు
- న్యాయ పరంగా పోరాడుదాం
- మంత్రి కొండా సురేఖ వివాదం
- దోచుకొని తన్నుకుంటున్నారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లలో వెనకడుగు వేసే ప్రకస్తే లేదని టీపీసీసీ చీఫ్ మహేహ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో బీసీ సంఘాల నేతలతో సమావేశం అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ‘ కుల సర్వేకు ఆద్యులు రాహుల్ గాంధీ. స్వాతంత్ర్యం అనంతరం శాస్త్రీయ బద్దంగా కుల సర్వే నిర్వహించి అఫిషియల్ డాక్యుమెంట్ ఇచ్చాం. కామారెడ్డి డిక్లరేషన్‌కే కట్టుబడి ఉన్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు మద్దతు ఇస్తున్నాం.

మిగతా 3లో..

# ఎవరీ సుమంత్..?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :**

మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ ఎపిసోడ్ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంటు కంపెనీల యాజమాన్యాలను సుమంత్ బెదిరించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. కాలుష్య నియంత్రణమండలి (పీసీబీ)లో ఓఎస్డీగా నియమితులై.. డిప్యుటేషన్ మీద అటవీ, దేవాదాయ మంత్రి కార్యాలయంలో ఓఎస్డీగా పనిచేసిన సుమంత్ ను తొలగిస్తూ మంగళవారం పీసీబీ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. అయితే, హైదరాబాద్ జూబ్లీహిల్స్ గాయత్రిహిల్స్‌లోని మంత్రి సురేఖ నివాసంలో సుమంత్ ఉన్నారని సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. సుమంత్ పై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో అతడిని అదుపులోకి తీసుకునేందుకు వెళ్లారు. కొండా సురేఖ కుమార్తె సుస్మిత వారిని ఇంట్లోకి అనుమతించలేదు. దీంతో అర్ధరాత్రి వేళ హైడ్రామా చోటు చేసుకుంది. దీంతో ఎవరీ సుమంత్? ఏంటీ అసలు గొడవ?.. అనే విషయాలపై ప్రజలు ఆరా తీస్తున్నారు. ఎన్. సుమంత్ పొల్యూషన్ బోర్డులో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగిగా నియామకం అయ్యాడు. డిప్యూటేషన్ మీద మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా నియమితులయ్యారు. ఏడాదికోసారి సుమంత్ డిప్యూటేషన్ పొడిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్ నెలలో సుమంత్ డిప్యూటేషన్ ముగుస్తుంది. మళ్లీ డిప్యూటేషన్ పొడిగింపు కోసం సురేఖ ప్రయత్నం చేస్తున్నారు. ఈలోపే సుమంత్





టెర్మినెట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుమంత్‌పైన అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఐఏఎస్ అధికారులకుసైతం నేరుగా ఆదేశాలు జారీ చేసే స్థాయికి సుమంత్ ఎదిగారని అధికార వర్గాల్లో చర్చ ఉంది. అటవీ శాఖల్లో బదిలీలు, ప్రమోషన్లకు లంచాలు తీసుకుంటారని ఆరోపణలు ఉన్నాయి. సెటిల్మెంట్లు, బెదిరింపులకు పాల్పడడం సమంత్ నైజంగా ప్రచారంలో ఉంది. కొండా దంపతుల కెమార్తె సుస్మిత పటేల్‌కి సుమంత్ క్లాస్‌మేట్. దీంతో కొండా కుటుంబానికి సుమంత్ దగ్గరయ్యాడు.

సమంత్ గృహప్రవేశానికి సుస్మిత పటేల్ లండన్ నుంచి ప్రత్యేకంగా వచ్చారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రౌడీ షీటర్ గోపాల నవీన్‌రాజ్‌తో కలిసి సుమంత్ సిటిల్మెంట్లు చేస్తాడనే ప్రచారం ఉంది. సుమంత్ కుటుంబం మీద కూడా వివిధ రకాల ఆరోపణలు ఉన్నాయి. సుమంత్ తండ్రి సుబ్రమణ్యం విద్యుత్ శాఖలో అధికారి. అవినీతి ఆరోపణల కేసులో పలు సార్లు ఉద్యోగం నుండి తొలగించబడ్డారు. సుమంత్ సోదరుడు ఆస్ట్రేలియాలో భార్యను హత్యచేసిన కేసులో కూడా సుబ్రమణ్యం అరెస్ట్ అయ్యారు. హైదరాబాద్ కొంపల్లిలో సుమంత్ కు అధునాతన గృహం, విలాసవంతమైన జీవితం, ఆడి కారు ఉంది.

# డేంజర్ జోన్‌లో బీసీ మంత్రి కొండా

**( మొదటిపేజీ తరువాయి )**

ఆయన అరెస్ట్ అడ్డుకోవడం రాజకీయంగా దుమారం చెలరేగింది. ఇవన్నీ ఒక ఎత్తు అయితే మంత్రి కుమార్తె ఏకంగా ముఖ్యమంత్రిపైనే విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరులు, అనుచరులపైనా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఆ మంత్రివైఖరిపై కాస్త అసంతృప్తితో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి ఆమె కూతురు చేసిన ఆరోపణలు మరింత అగ్గిరాజేసినట్లు అయ్యింది. అంతేకాదు కేబినెట్ మీటింగ్‌కు సైతం ఆ మంత్రి గైర్హాజరయ్యారు. దీంతో ఆమె మంత్రి పదవి ఉంటుందా? ఊడుతుందా? హైకమాండ్ ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతుంది అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇంతకీ ఆమంత్రి ఎవరో అర్థమయ్యే ఉంటుంది కదూ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ. కొండా సురేఖ మంత్రి పదవి ఇప్పుడు డేంజర్‌జోన్‌లో పడినట్లు అయ్యింది. మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారనే ప్రచారం జోరుగా సాగుతుంది. ముఖ్యమంత్రి, మంత్రులపై ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణంగా తెలుస్తోంది.కొండా సురేఖ మంత్రి అయిన తర్వాత వరుస వివాదాలు ఎదుర్కొంటున్నారు. తొలుత అగ్రనటుడు అక్కినేని నాగార్జున, హీరోయిన్ సమంతలపై అనుచిత వ్యాఖ్యలు చేసి కోర్టుల్లో కేసులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద దుమారాన్నే రేపిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఒక ప్రైవేట్ పార్టీలో మద్యం గురించి మాట్లాడిన మాటలు సైతం వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఇవన్నీ ఒక ఎత్తు అయితే జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మంత్రి కొండా సురేఖకు పొసగడం లేదు అని ప్రచారం జరుగుతుంది. మేడారం , భద్రకాళి టెండర్ల దగ్గర నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో వార్ నడుస్తోంది అని తెలుస్తోంది.ఇరువురి మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటుంది అని రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చ్చ జరుగుతుంది. అందుకే ఇటీవల ఇన్‌చార్జి మంత్రి హోదాలో మేడారం జాతర ఏర్పాట్లపై సమీక్ష జరగ్గా అందుకు దేవాదాయ శాఖ మంత్రి అయిన కొండా సురేఖ గైర్హజరయ్యారనే టాక్ వినిపిస్తోంది.అంతేకాదు ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలకు సైతం కొండా సురేఖ దూరంగా ఉంటున్నారని పొలిటికల్ సర్కిల్‌లో వార్తలు గుప్పుమంటున్నాయి. ఇటీవల కాలంలో మంత్రులు ఇష్టారీతిన వ్యవహరిస్తుండటం ఇష్టం వచ్చినట్ల కామెంట్స్ చేసుకోవడంతో దాని ప్రభావం అటు పాలన ఇటు ప్రభుత్వంపై పడుతుంది అని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి సురేఖ వ్యవహారశైలిపైనా సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇలాంటి తరుణంలో మంత్రి కొండా సురేఖ తనయ సుస్మిత చేసిన వ్యాఖ్యలు పుండుమీద కారం చల్లినట్లు అయ్యింది. ఓఎస్డీని తొలగించిన విషయంలో కొండా సురేఖ తనయ సుస్మిత అంతలా రియాక్ట్ అవ్వడంతోపాటు ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, అనుచరుల మీద చేసిన వ్యాఖ్యలు ఇప్పుడురాజకీయంగా దుమారం రేపుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు రోహిన్ రెడ్డిపైనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి సోదరులు కొండల్ రెడ్డి, తిరుపతిరెడ్డిల సెక్యూరిటీ గురించి కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ఓఎస్డీ సుమంత్ గన్ తీస్తే ఆ గన్ ఎక్కడ నుంచి వచ్చిందని రోహిన్ రెడ్డి ఇచ్చాడా లేక సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చాడా అంటూ చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఓఎస్డీని విధుల నుంచి తప్పించడంతోపాటు అతడిపై అనేక ఆరోపణలు ఉండటంతో విచారించేందుకు వెళ్లగా ఎందుకంతలా అడ్డుపడుతున్నారో అన్న అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి కొండా సురేఖ తనయ సుస్మిత చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్షానికి అస్త్రం ఇచ్చినట్లేనని తెలంగాణ రాజకీయాల్లో చర్చ జరుగుతుంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి సమావేశాలకు సైతం మంత్రి కొండా సురేఖ దూరంగా ఉండటం... మంత్రులతో పొసగకపోవడం...తన అనుచరులు, కుటుంబంపై విమర్శలు చేసిన వారిని కేబినెట్‌లో కొనసాగిస్తే సరి కాదేమో అనే ఆలోచనలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి కొండా సురేఖను కేబినెట్‌లో కొనసాగిస్తే అసమ్మతికి తావిచ్చినట్లు అవుతుందేమోననే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి మల్లగుల్లాలుపడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశానికి సైతం మంత్రి కొండా సురేఖ గైర్హాజరయ్యారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి కొండా సురేఖ విషయంలో ఎలాంటి స్టెప్ తీసుకోబోతున్నారు అనేది ఉత్కంఠగా మారింది. మరోవైపు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్లపై పోరాటం చేస్తోంది. తెలంగాణలో కూడా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి బీసీలకు దగ్గరవ్వాలనే భావనలో కాంగ్రెస్ ఉంది.

# సర్కార్‌కు ఎదురుదెబ్బ

**( మొదటిపేజీ తరువాయి )**

దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం కొట్టివేసింది.పాత రిజర్వేషన్లప్రకారమే ఎన్నికలకు వెళ్లొచ్చు అని సుప్రీంకోర్టు తెలిపింది.రిజర్వేషన్లు 50 శాతం దాటడం రాజ్యాంగ విరుద్ధం అన్నది కేవలం అపోహ మాత్రమేనని ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ బలంగా వాదనలు వినిపించారు. ఇరువాదనలు విన్న జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం తీర్పు వెలువరించింది. హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసేందుకు నిరాకరించింది. మెరిట్ ఆధారంగా తదుపరి తెలంగాణ హైకోర్టులో కేసుల విచారణ కొనసాగుతుందని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. సుప్రీంకోర్టు కూడా పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లొచ్చని వివరించింది. ఇకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ఉద్దేశించిన జీవో నంబర్ 9 పై హైకోర్టు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. హైకోర్టు నిర్ణయంతో స్థానిక సంస్థల ఎన్నిల నిర్వహణకు బ్రేక్ పడింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం విచారణ చేపట్టింది. అక్కడ కూడా వారికి అనుకూలమైన తీర్పు రాలేదు. స్టే ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు ఎస్ఎల్పీని కొట్టేసింది. బీసీ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టులో చుక్కెదురు అవ్వడంతో తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుందో అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.తెలంగాణ ప్రభుత్వం పాస్ చేసిన బిల్లుపై గవర్నర్‌పై ఒత్తిడి పెంచే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు హైకోర్టు తీర్పు వరకు వేచి చూసే అవకాశం ఉంది. ఒకవేళ 50 శాతం పరిధిలోనే రిజర్వేషన్లు ఉండాలి అని హైకోర్టు తీర్పు ఇస్తే దానిపై మరోసారి అధ్యయనం చేసి ఎన్నికలకు వెళ్లాలి. ఇలా వెళ్తే ప్రజల నుంచి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో పార్టీ పరంగా 42 శాతం పదవులు ఇచ్చి బీసీలను బుజ్జగిస్తుందా అనేది వేచి చూడాలి.

# రాష్ట్రంలో కొత్త వ్యవసాయ కళాశాలలు

- **అగ్రివర్సిటీకి బాధ్యతలు అప్పగింత**
- **అధునాతన వ్యవసాయ పద్ధతులు**
- **75 నుంచి 100 ఎకరాల విస్తీర్ణం**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ కేబినెట్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మరో మూడు కొత్త వ్యవసాయ కళాశాలలను నిర్మించాలని నిర్ణయించింది. జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీకి అనుబంధంగా ఈ మూడు వ్యవసాయ కళాశాలలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రులంతా ఏకాభిప్రాయం తెలిపారు. ఈ కాలేజీలను నల్గొండ, నిజామాబాద్, వికారాబాద్ లో నిర్మించాలని అభిప్రాయానికి వచ్చింది. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు రాష్ట్ర మంత్రులు, సీఎస్ రామకృష్ణారావు, ఇతర ప్రభుత్వ సలహాదారులు పాల్గొన్నారు.

ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే మూడు కొత్త వ్యవసాయ కళాశాలలను ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపారు. వ్యవసాయ విద్య అందుబాటులో లేని ప్రాంతాలలో ఈ కళాశాలలను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని అగ్రివర్సిటీకి ఈ బాధ్యతలను అప్పగించారు.అగ్రివర్సిటీ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అధ్యయనం నిర్వహించి నూతన కళాశాలల ఏర్పాటుకు అనువైన మూడు ప్రాంతాలను గుర్తించింది. నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లి, నల్గొండ జిల్లాలోని హుజూర్‌నగర్, వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జాతీయ రహదారి సమీపంలో ఉన్న స్థలాలను ఎంపిక చేశారు. ఈ ప్రాంతాల్లో కనీసం 75 ఎకరాల నుంచి 100 ఎకరాల విస్తీర్ణంలో స్థలం అందుబాటులో ఉందని వర్సిటీ ప్రభుత్వానికి నివేదించింది. ఈ ప్రతిపాదనల ప్రకారం, ఒక్కో కళాశాల నిర్మాణానికి సుమారు రూ. 120 కోట్లు కేటాయించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, ప్రతి కళాశాలకు సుమారు 100 మంది బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు అవసరమవుతాయి.

ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవసాయ కోర్సుల కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో వీలైనంత త్వరగా కేంద్ర సంస్థ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అనుమతిని పొంది, ఈ విద్యాసంవత్సరం నుంచే తరగతులను ప్రారంభించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం యోచిస్తోంది. ఇందుకోసం తాత్కాలిక భవనాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, ఇతర కళాశాలల నుంచి సిబ్బందిని బదిలీ చేసి బోధన చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. నూతనంగా ఏర్పాటు కానున్న ఒక్కో కళాశాలలో బీఎస్సీ వ్యవసాయ కోర్సులో 60 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి, మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభించేందుకు వీలుంటుంది.

ఈ కొత్త కళాశాలల ఏర్పాటు నిర్ణయం రాష్ట్రంలోని గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా మారనుంది. అధునాతన వ్యవసాయ పద్ధతులు, సాంకేతికతపై శిక్షణ పొందే అవకాశం పెరగడం ద్వారా, తెలంగాణలో వ్యవసాయ రంగం మరింత సాంకేతికపరంగా అభివృద్ధి చెందుతుంది. వ్యవసాయాధారిత తెలంగాణ రాష్ట్రానికి ఇది ఒక గొప్ప ముందడుగు. పెరుగుతున్న వరి దిగుబడితో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న నేపథ్యంలో ఈ నూతన కళాశాలలు భవిష్యత్ వ్యవసాయ నిపుణులను తీర్చిదిద్ది, ఆహార భద్రత, గ్రామీణాభివృద్ధికి దోహదపడతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## నిన్న మల్లోజుల.. నేడు ఆశన్న

**( మొదటిపేజీ తరువాయి )**

ఒక యూట్యూబర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కూడా "తుపాకీ కన్నా చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయన అభయ్ బాటలో నడిచినట్లు తెలుస్తోంది.

తెలుగు రాష్ట్రాల్లో కీలక దాడుల సూత్రధారి... తెలంగాణలోని ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవిపేటకు చెందిన ఆశన్న, 1989లో అజ్ఞాతంలోకి వెళ్లారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన అనేక కీలక దాడుల్లో ఆయనకు ప్రమేయం ఉంది. 1999లో హైదరాబాద్‌లో ఐపీఎస్ అధికారి ఉమేశ్ చంద్ర హత్య, 2000లో ఘట్‌కేసర్ వద్ద మాజీ హోంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి హత్య కేసుల్లో ఆయన నిందితుడు.

**నక్సలిజానికి భారీ ఎదురుదెబ్బ.. రెండు రోజుల్లో 258 మంది లొంగుబాటు...**

దేశంలో నక్సలిజానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి భారీ విజయం లభించింది. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కేవలం రెండు రోజుల వ్యవధిలో 258 మంది నక్సలైట్లు లొంగిపోయారు. ఈ కీలక పరిణామంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా గురువారం తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా ప్రకటన చేశారు. హింసా మార్గాన్ని వీడి, భారత రాజ్యాంగంపై విశ్వాసం ప్రకటిస్తూ ఇంత పెద్ద సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం గమనార్హం. ఈ లొంగుబాట్ల వివరాలను అమిత్ షా స్వయంగా వెల్లడించారు. "ఛత్తీస్‌గఢ్‌లో బుధవారం 27 మంది, గురువారం 170 మంది ఆయుధాలు వీడారు. అదేవిధంగా, మహారాష్ట్రలో బుధవారం 61 మంది లొంగిపోయారు. దీంతో మొత్తం 258 మంది జనజీవన స్రవంతిలో కలిశారు" అని ఆయన తెలిపారు. ఈ పరిణామం నక్సలిజంపై పోరాటంలో ఒక ప్రధాన విజయమని ఆయన అభివర్ణించారు. హింసను విడనాడిన వారికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నిరంతర చర్యల వల్లే నక్సలిజం ఇప్పుడు చివరి శ్వాస తీసుకుంటోందని అమిత్ షా వ్యాఖ్యానించారు. నక్సలైట్ల విషయంలో తమ ప్రభుత్వ విధానం చాలా స్పష్టంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. "లొంగిపోవాలనుకునే వారికి ఎల్లప్పుడూ స్వాగతం ఉంటుంది.

# వికసిత్ భారత్ కేంద్రంగా ఏపీ




**( మొదటిపేజీ తరువాయి )**

ప్రధాని వినమ్రపూర్వక నమస్కారాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాస్త్రసాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రాంతమని, యువత ఎంతో చైతన్యవంతులని ప్రధాని తెలిపారు. ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి నేతలు ఉన్నారని మోదీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉందన్నారు. గత 16 నెలల్లో డబుల్ ఇంజన్ సర్కారు వల్ల ఏపీలో ప్రగతి వేగంగా జరుగుతోందన్నారు. ఢిల్లీ, అమరావతిలు రెండూ వేగంగా అభివృద్ధి దిశగా వెళ్తున్నాయన్నారు. స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తైన 2047 నాటికి భారత్ వికసిత్ భారత్ గా తయారవుతుందన్నారు.

21వ శతాబ్దం భారత దేశానిదని, 140 కోట్ల మంది భారతీయులది అవుతుందని మోదీ తెలిపారు. విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, రక్షణ రంగాలకు చెందిన చాలా ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశామన్నారు. ఈ ప్రాజెక్టులన్నీ రాష్ట్రంలో కనెక్టివిటి బలోపేతం కావటంతో పాటు పరిశ్రమలను బలోపేతం చేస్తాయన్నారు. ఈ ప్రాజెక్టులతో కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. దేశానికైనా, రాష్ట్రానికైనా ఇంధన భద్రత అవసరమన్నారు. ప్రస్తుతం 3 వేల కోట్ల విలువైన ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులను ప్రారంభించామని, తద్వారా దేశ ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్లాక్ అవుట్ లాంటి విద్యుత్ సంక్షోభాలు వచ్చాయని, తలసరి విద్యుత్ వినియోగం 1000 యూనిట్ల కంటే తక్కువే ఉందని, చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూడా లేని పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు క్లీన్ ఎనర్జీ నుంచి మన అవసరాలకు తగినంత ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తున్నామన్నారు. 1400 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగం ఇప్పుడు దేశంలో ఉందని, తగినంత విద్యుత్ దేశ ప్రజలకు లభ్యం అవుతోందని తెలిపారు.

శ్రీకాకుళం నుంచి ఆంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్ ను జాతికి అంకితం చేశామని తెలిపారు. దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా నడుస్తోందన్నారు. 20 వేల సిలిండర్ల సామర్థ్యంతో ఇండేన్ బాటిలింగ్ ప్లాంట్‌ను చిత్తూరులో ప్రారంభించామన్నారు.మల్టీమోడల్ ఇన్ఫ్రా ప్రాజెక్టులతో కనెక్టివిటీ పెంచుతున్నట్లు తెలిపారు. సబ్బవరం నుంచి షీలా నగర్ వరకూ కొత్త హైవేతో కనెక్టివిటీ పెరిగిందన్నారు. రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైందని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రాజెక్టులను ప్రారంభించుకున్నామన్నారు.

వికసిత్ భారత్ 2047 సాధన సంకల్పానికి స్వర్ణాంధ్ర లక్ష్యం మరింత బలం అందిస్తుందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఆంధ్రప్రదేశ్ వేగాన్ని మరింతగా పెంచుతుందన్నారు. భారత్ దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోందన్నారు. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజం ఏపీలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించిందన్నారు. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఏపీలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సీఈఓ చెప్పారన్నారు.డేటా సెంటర్,ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్ లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయన్నారు.

ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పు తీరం బలోపేతం అవుతుందన్నారు. విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్ కే కాదు ప్రపంచానికి సేవలందిస్తుందన్నారు. సీఎం చంద్రబాబు విజన్ ను అభినందిస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రగతికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా కీలకం ఏపీ అభివృద్ధి చెందాలంటే రాయలసీమ కూడా అభివృద్ధి అంతే అవసమన్నారు. కర్నూలులో ప్రారంభించిన ప్రాజెక్టులు ఈ ప్రాంత ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని, పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలిపారు. ఏపీ వేగవంతమైన అభివృద్ధి కోసం కొప్పర్తి ఒర్వకల్ పారిశ్రామిక నోడ్ల ద్వారా పచ్చే పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. 21వ శతాబ్దపు మాన్యుఫాక్చరింగ్ కేంద్రంగా ప్రపంచ దేశాలు భారత్ ను చూస్తున్నాయన్నారు. భారత్ లో ఉత్పత్తి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకుంటోందని, ఆత్మనిర్భర్ భారత్ లో ఏపీ కీలకంగా మారిందని గుర్తుచేశారు. కృష్ణా జిల్లా నిమ్మకూరులో రక్షణ రంగానికి చెందిన నైట్ విజన్ గాగుల్స్, క్షిపణుల సెన్సార్లు, డ్రోన్ గార్డులను తయారు చేస్తున్నామని,ఇది రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతులను కూడా చేసేందుకు ఆస్కారం ఇస్తుందన్నారు. ఆపరేషన్ సింధూర్ లో దేశంలో తయారైన ఉత్పత్తుల బలం ఏమిటో చూశామన్నారు.కర్నూలులో భారత్ డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేయాలని ఏపీ నిర్ణయించటం సంతోషదాయకమన్నారు.ఆపరేషన్ సింధూర్ లో డ్రోన్ల పనితీరు ఏమిటో తెలియచెప్పిందన్నారు. నవరాత్రి ముందు జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చామని, ప్రజలపై పన్నుల భారం తొలగించామని తెలిపారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పేరిట కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయమన్నారు. జీఎస్టీ సంస్కరణల వల్ల ఏపీ ప్రజలు రూ.8 వేల కోట్ల మేర ప్రజలకు ఆదా అవటం సంతోషదాయకమన్నారు. కానీ ఆ ప్రయోజనాలు అందరికీ అందాల్సి ఉంది... అప్పుడే అది సఫలమైనట్టన్నారు.

# ప్రజా పాలన సంబురాలు

**( మొదటిపేజీ తరువాయి )**



ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది. ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్ రైతుల ఖాతాల్లో వెంటవెంటనే జమ చేయాలని నిర్ణయం తీసుకుంది. కలెక్టర్లు, అదనపుకలెక్టర్లు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని.. ప్రతి కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ, సమన్వయానికి ఒక్కో అధికారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రంలో కొత్తగా మూడు (3) అగ్రికల్చర్ కాలేజీల ఏర్పాటు కు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. హుజూర్ నగర్, కొడంగల్, నిజామాబాద్ లో అగ్రికల్చర్ కాలేజీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఉత్సవాల నిర్వహణ.. సంబంధిత ఏర్పాట్లపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం. ఇద్దరు పిల్లలకు మించి సంతానమున్నవారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనను మంత్రివర్గం పునరాలోచన చేసింది. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఈ గరిష్ఠ నిబంధన ను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఈ నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ సూచనప్రాయంగా అంగీకరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో ఏన్కూర్ మార్కెట్ యార్డ్ కు పది ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయానికి ఇప్పుడున్న చోటనే అదనంగా 7 ఎకరాల భూమిని కేటాయించే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నల్సార్ యూనివర్సిటీ అడ్మిషన్లలో ఇప్పుడు తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతం పెంచాలని కేబినెట్ తీర్మానం చేసింది. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. మెట్రో 2A, 2B విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను పీపీపీ మోడ్లో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంపై సుదీర్ఘంగా చర్చించింది. మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో సాధ్యాసాధ్యాలు, అందులో ముడిపడి ఉన్న అంశాలన్నింటినీ లోతుగా అధ్యయనం చేసేందుకు ఉన్నత అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సీఎస్ ఛైర్మన్గా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఎంఏయూడీ కార్యదర్శి, లా సెక్రెటరీ, మెట్రో రైలు ఎండీ, అర్బన్ ట్రాన్స్పోర్ట్ అడ్వయిజర్ అధికారుల కమిటీలో సభ్యులుగా ఉంటారు. అధికారుల కమిటీ తమ రిపోర్టును కేబినేట్ సబ్ కమిటీకి అందిస్తుంది. కేబినేట్ సబ్ కమిటీ సిఫారసుల ఆధారంగా మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గం తీర్మానించింది. రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. జాతీయ రహదారులు, జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, పర్యాటక ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలతో అనుసంధానమయ్యే రహదారులకు సంబంధించి అభివృద్ధి, విస్తరణ పనులు చేపడుతాం. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సంబంధించి రక్షణ శాఖ భూములు వినియోగించుకుంటున్నందున వారికి ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాల భూములను అప్పగిస్తూ కేబినెట్ తీర్మానం చేసింది.

కృష్ణావికారాబాద్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హైక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ రాష్ట్ర తీర్మానం చేసింది. మన్ననూర్‌శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మొత్తం వ్యయంలో మూడో వంతు రాష్ట్రప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ సలహాదారుల పాల్గొనడంతో ఈ భేటీ సుదీర్ఘంగా సాగింది. ప్రజా ప్రభుత్వం స్థాపించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 1 నుంచి 9 వరకు 'ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను' నిర్వహించడానికి నిశ్చయించారు.



# ఎయిర్ పోర్టులో బంగారం పట్టివేత

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారుల తనిఖీలు చేసి భారీగా బంగారం స్వాధీనం చేసుకున్నారు. షార్జా నుంచి హైదరాబాద్ వస్తున్న ప్రయాణికుల వద్ద 2.37 కోట్ల విలువచేసే అక్రమ బంగారం గుర్తించారు. నిందితుడు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో దిగి అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్న డిఆర్ఐ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. నిందితుడి లగేజీ బ్యాగ్ చెకింగ్ చేయడంతో 1798 గ్రాముల 7 బంగారం కడ్డిలు కనిపించాయి. బంగారం స్వాధీనం చేసుకున్న డిఆర్ఐ అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# బరితెగింపు వెనక... బలమేమిటో...?

- ప్రభుత్వ బోరు బావి మింగిన ఘనుడు
- దాహార్తితో అలమటిస్తున్న గ్రామ ప్రజలు
- గ్రామపంచాయతీ కార్యదర్శి పట్టింపులేని వైనం



**మునుగోడు, విశాలభారతి:**

మండల కేంద్రంలోని మునుగోడు నుంచి నల్లగొండ ఆర్ అండ్ బి రోడ్డు లోని బ్రిడ్జి కి నిర్మించిన రెయిలింగ్ ధ్వంసం చేసిన ఘటన మరువకముందే.. మరో ఘాతుకం వెలుగులోకి వచ్చింది... అంతా మా ఇష్టం.. అడ్డొస్తే ఏది వదలం అనే ప్రత్యేక కథనం "విశాల భారతి"గురువారం వెలుగులోకి తీసుకొచ్చింది. దీనిపై ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ధ్వంసం చేసిన రెయిలింగ్ గుర్తించి మళ్లీ యధావిధిగా అమచారు. ఇందుకు కారణం వ్యక్తులపై చర్యలు చేపడతామని ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. ఈ విషయమై వాహనదారులు, మండల ప్రజలు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం పరిశీలించడానికి వెళ్లిన క్రమంలో "విశాల భారతి" మరిన్ని అక్రమాలు కనిపెట్టింది. మునుగోడు గ్రామ ప్రజల దాహార్తి తీర్చడం కోసం గత 20 సంవత్సరాల క్రితమే గ్రామ రెవిన్యూ సర్వేనెంబర్ 973లోని ప్రభుత్వ భూమిలో అప్పటి ప్రభుత్వం బోరుబావిని ఏర్పాటు చేసింది . ఆ బోరు బావిని తన స్వార్థ స్వలాభం కోసం ఒక ఘనుడు మట్టితో కప్పేసి కబ్జా చేసిన ఘటన వెలుగు చూసింది. ప్రభుత్వ వసాయ భూమిలో గ్రామపంచాయతీ అనుమతి లేకుండా రెండు గదుల నిర్మాణం చేపట్టి రాత్రి పగలు తేడా లేకుండా వందలాది ట్రిప్పుల మట్టిని తోలుతూ జెసిబి లతో ఆ మట్టిని చేసిన చదువు చేసి బోరుబావిని మట్టితో కూడిపారు. ఈ బరితెగింపు వెనక.. బలం మేమిటోనని ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. గ్రామంలో నీరు సరిపడలేక ప్రజల దాహార్తి తీరడం లేదు. ఇంట్లో వాడుకొనుటకు నీరు లేక గ్రామస్తులు అలమటిస్తున్నారు . ఇంత జరిగిన పంచాయతీ అధికారులు మాత్రం పట్టింపు లేకుండా ఉండడం వెనుక మర్మం ఏమిటో తెలియడం లేదు . అధికారుల కను సన్నల్లోనే ఈ తతంగం జరిగిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# వెనకడుగు వేసే ప్రసక్తే లేదు

**( మొదటిపేజీ తరువాయి )**




బంద్ విజయవంతం కావాలి. బీసీ బంద్‌తో కను విప్పు కలగాలి. అసెంబ్లీలో మద్దతు ఇచ్చి బయటకు వచ్చి మోకాలడ్డు పడుతున్నారు. రాహుల్ గాంధీ ఎవరి వాటా వారికి నినాదం.. ఉద్యమంగా మారింది. రాహుల్ గాంధీ నినాదం గొప్ప వరం. బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయ పరంగా పోరాడుదాం. రాజకీయాలు ఎన్నికల వరకే. రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది. రిజర్వేషన్ల 9 వ షెడ్యూల్ చేర్చే విషయంలో ప్రధాని మోదీని అడిగేందుకు బీజేపీ నేతలు ఎందుకు జంకుతున్నారు. బీజేపీ బిఆర్ఎస్‌లో పాయికారి ఒప్పందంతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం. సిఎం రేవంత్,నాకు ఉన్న సఖ్యత దేశంలో ఎక్కడా లేదు. రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ ఎనలేని కృషి చేస్తున్నారు' అని స్పష్టం చేశారు. మంత్రి కొండా సురేఖ అంశంపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ఇన్‌ఛార్జ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎక్కడో కమ్యూనికేషన్ లోపంగా కనిపిస్తుందన్నారు. సాయంత్రం లోగా ఈ విషయంపై క్లారిటీ వస్తుందని మహేష్ గౌడ్ అన్నారు. కాగా, సుప్రీం కోర్టు తీర్పుపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. హైకోర్టులో కేసుకి సమయం ఉందని.. వేచి చూస్తామన్నారు. హైకోర్టులోనే తేల్చుకుంటామన్నారు. బీసీ రేజర్వేషన్ అంశం మీద కాంగ్రెస్ పార్టీ కమిట్మెంట్‌తో ఉందని.. వెనక్కి తగ్గేది లేదంటూ ఆయన స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే ఎన్నికలకు పోవాలనే తపన ఉందని.. హై కోర్టులో పోరాడతామని మహేష్‌గౌడ్ చెప్పుకొచ్చారు. మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్‌పై బీజేపీ చీఫ్ రామచందర్‌రావు మాట్లాడుతూ.. సిమెంట్ ఫ్యాక్టరీని బెదిరించడంలో పెద్దవారి హస్తముందని కొండ సురేఖ కుటుంబ సభ్యులు చెబుతున్నారని.. దీని వెనుక ఎవరెవరు ఉన్నారో బయట పెట్టాలన్నారు. "కాంగ్రెస్ అంటేనే కరప్షన్. కాంగ్రెస్ నేతల ఆస్తుల వివరాలు బయట పెట్టాలి. బలవంతంగా కాంగ్రెస్ వసూలు చేస్తుంది. సీఎంపై ఆరోపణలు చేసింది కేబినెట్ మినిస్టర్ కుటుంబ సభ్యులే. దోచుకున్న సొమ్మును పంచుకోలేక దంచుకొని తన్నుకుంటున్నారు. కొండ సురేఖ కుమార్తె మాట్లాడిన విషయంపై విచారణ జరపాలి.

# ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

- బోర్‌వెల్ కార్మికుడు మృతి
- హయత్‌నగర్ పరిధిలో విషాద ఘటన
- ఇద్దరికి తీవ్ర గాయాలు

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**

హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) ఎగ్జిట్ నెం.11 వద్ద బుధవారం రాత్రి జరిగిన భయంకర రోడ్డు ప్రమాదంలో ఒక బోర్‌వెల్ కార్మికుడు మృతి చెందగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటనపై హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... ఫిర్యాదుదారుడు సయ్యద్ ముజ్తబా (48), బోర్‌వెల్ సూపర్వైజర్, యకుత్‌పురా, హైదరాబాద్ నివాసి, తన బృందంతో కలిసి బోర్‌వెల్ వాహనం (TS-12-UC-7847)లో పెద్ద అంబర్‌పేట్ గ్యారేజ్ నుండి జల్పల్లి వైపు బయల్దేరారు. రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో ఓఆర్ఆర్‌లోని వాటర్‌ఫాల్స్ బ్రిడ్జి వద్ద వాహనంలోని ముందు కుడి టైర్ పగిలిపోవడంతో వాహనం ఆగిపోయింది.దాంతో మరో సూపర్వైజర్ సయ్యద్ ఫజల్ మరో టైర్‌ను ఆటో ట్రాలీలో (TS-13-UD-2024) తీసుకువచ్చి బోర్‌వెల్ వాహనం వెనుక ఆపి టైర్ మార్చే పనులు చేస్తున్నారు. ఈలోగా రాత్రి 9.30 గంటల సమయంలో, ఘాట్‌కేసర్ నుండి బొంగులూరు వైపు వెళ్తున్న గూడ్స్ క్యారియర్ లారీ (AP-39-UC-6805) డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవ్ చేసి, వెనుక నుండి ఆటో ట్రాలీని ఢీకొని, అక్కడ ఉన్న కార్మికులను బలంగా ఢీకొట్టాడు అని సీఐ వివరించారు.దీంతో బోర్‌వెల్ కార్మికుడు మడ్కం దేవా (36), చత్తీస్‌గఢ్ రాష్ట్రం, సుక్మా జిల్లా, ఎర్రబోర్ ప్రాంతానికి చెందినవాడు, తలకు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ఫిర్యాదుదారుడు సయ్యద్ ముజ్తబా కుడి మోకాలి కింద అంతర్గత గాయాలు పొందగా, హయత్‌నగర్‌లోని నీలాద్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరో సూపర్వైజర్ సయ్యద్ ఫజల్ తలకు, రిబ్స్‌కు గాయాలు, ఒక కాలు, ఒక చేయి విరగడంతో ఓవైసీ ఆసుపత్రి, సంతోష్‌నగర్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు. ఈ ఘటనపై ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, లారీ డ్రైవర్ పండ్ల నాగరాజు (చిరమండొడ్డి, ఆస్పరి మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం)ను అదుపులోకి తీసుకున్నామని హయత్‌నగర్ సీఐ నాగరాజు గౌడ్ తెలిపారు.



# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం పెంపొందించాలి

**పలు పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ వెంకటేశ్వర్రావు**


**వాజేడు, విశాలభారతి:**

వాజేడు మండల విద్యాశాఖ అధికారి అయిన తేజావత్ వెంకటేశ్వరరావు ఈరోజు ఉదయం 9 గంటలకు ఎంపిపియస్ వాజేడు పాఠశాలకు ప్రార్ధన సమయంలో హాజరు అవ్వడం జరిగింది. ఎంపీపీయస్ మురుమూరు కాలనీ,, పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధనను పర్యవేక్షించి ఎఫ్ఎల్ఎన్ (FLN)లో భాగంగా ప్రతి ఉపాధ్యాయుడు కూడా టిఎల్ఎంలు ఉపయోగించాలని విద్యార్థులు యొక్క అభ్యసన సామర్థ్యం పెంపొందించాలని, ప్రతి ఉపాధ్యాయుడు కూడా వర్క్ పుస్తకాలను అనుసరించి పిల్లల్లో నైపుణ్యాలను పెంపొందించాలని చెప్పడం జరిగింది. ప్రతి ఉపాధ్యాయుడు కూడా టీచింగ్ డైరీ రాయాలని విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని, ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగింది. తర్వాత ఎంపీపీయస్ బిజినేపల్లి, ఎంపిపియస్ ప్రగల్లపల్లిని సందర్శించి విద్యార్థుల యొక్క నైపుణ్యాలను బోధన ద్వారా పెంపొందించాలని ఎంఈఓ గ సూచనలు ఇవ్వడం జరిగింది. వాజేడు మండలంలో ఉపాధ్యాయుల యొక్క ఎఫ్ఆర్ఎస్ నందు 100శాతం నమోదవడం జరిగింది. పిల్లలు ఎఫ్ ఆర్ ఎస్ నందు 73.59 శాతం హాజరు అవ్వడం జరిగింది.

# రాష్ట్ర బంద్ కు సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ మద్దతు

**మహబూబాబాద్ , విశాలభారతి:**

బీసీ లకు 42శాతం రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతి,గవర్నర్ ఆమోదించకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా Go నెంబర్ 9 ఆర్డినెన్స్ పై తెలంగాణ హైకోర్టు స్టే విధించించడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రం లోని బీసీ సంఘాలు ఐక్యంగా ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ బంద్ కు సిపిఐ (యం యల్)న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తుంది. తెలంగాణ రాష్ట్ర శాసన సభలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా బీసి లకు 42శాతం స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలని ఆమోదం తెలిపాయి. బీసీ లకు 42శాతం రిజర్వేషన్ రాజ్యాంగంలోని 9వ, షెడ్యూల్ లో ఈ రిజర్వేషన్ చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయాలనే డిమాండ్ తో తెలంగాణ రాష్ట్ర బంద్ ను అక్టోబర్ 18న బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చాయి. ఈ న్యాయమైన డిమాండ్ తో 18న జరుగు తెలంగాణ రాష్ట్ర బంద్ లో రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలు,అన్ని వర్గాల ప్రజలు పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని సీపీఐ (ఎం యల్)న్యూ డెమోక్రసీ పిలుపునిస్తుంది.



సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ
తెలంగాణ రాష్ట్ర కమిటీ

రాష్ట్ర కార్యదర్శి : అశోక్ ప్రెస్ నోట్ తేది.16-10-2025

**బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18న జరుగు తెలంగాణ రాష్ట్ర బంద్ కు సీపిఐ (యం ఎల్)న్యూ డెమోక్రసీ(అశోకన్న) సంపూర్ణ మద్దతు.**

బీసీ లకు 42శాతం రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదించకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా Go నెంబర్ 9 ఆర్డినెన్స్ పై తెలంగాణ హైకోర్టు స్టే విధించించడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రం లోని బీసీ సంఘా -లు ఐక్యంగా ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చాయి.ఈ బంద్ కు సిపిఐ (ఎం యల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తుంది. తెలంగాణ రాష్ట్ర శాసన సభలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా బీసి లకు 42శాతం స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలని ఆమోదం తెలిపాయి. బీసీ లకు 42శాతం రిజర్వేషన్ రాజ్యాంగంలోని 9వ, షెడ్యూల్ లో ఈ రిజర్వేషన్ చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయాలనే డిమాండ్ తో తెలంగాణ రాష్ట్ర బంద్ ను అక్టోబర్ 18న బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చాయి. ఈ న్యాయమైన డిమాండ్ తో 18న జరుగు తెలంగాణ రాష్ట్ర బంద్ లో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని సీపిఐ (ఎం యల్)న్యూ డెమోక్రసీ పిలుపునిస్తుంది.

ఇట్లు
అశోక్
రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కమిటీ
సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ

# మీడియాపై రాజకీయ కక్షలు సరికాదు

- పత్రికా స్వేచ్ఛపై ఏపీ ప్రభుత్వ దాడి
- జర్నలిస్టులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన



**తొర్రూరు, విశాలభారతి:**

సమాజానికి మూల స్తంభమైన మీడియాపై రాజకీయ కక్షలు సరికాదని, ప్రభుత్వ వైఫల్యాలు ప్రశ్నించినందుకు ఏపీ ప్రభుత్వ దాడులు హేయమైన చర్య అని ఐజేయు జాతీయ కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకుడు ముద్దసాని వెంకటేశ్వర్లు అన్నారు. ఏపీలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు మీడియాపై దాడులను నిరసిస్తూ జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట జాతీయ రహదారిపై నిరసన తెలిపారు.ప్లకార్డులు చేతబూని చంద్రబాబు ప్రభుత్వ తీరును ఎండగట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సాక్షి పత్రికపై చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సరైనది కాదన్నారు. నిజాలు నిర్భయంగా రాసే, చూపించే మీడియా సంస్థలపై టెర్ర రైజ్ చేసే ధోరణులను ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతిపక్షాలు, సమాచార మాధ్యమాలు గొంతుకను వినిపించే హక్కు లేకుండా చూడటం నియంత పాలనేనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి పత్రిక ఎడిటర్ పై వరస కేసులు నమోదు చేయడం ఆక్షేపణీయమన్నారు. పత్రికా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, హక్కులను కాలరాసేలా చంద్రబాబు ప్రభుత్వం దిగజారుడు కుట్రలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు కొత్తూరు రమేష్, బీసీ సంఘ నాయకులు కొండా వెంకన్న, కొదునూరి సధాకర్, అవారి అంజన్న, అనపురం వెంకన్న, జర్నలిస్టులు మేరుగు రమేష్, జిలుకర రాజు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**ట్రాఫిక్ ఏసిపి పి నాగభూషణం**

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

భావి భారత పౌరులైన విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించడంతోపాటు వారిని ట్రాఫిక్ విధులలో భాగస్వామ్యం చేయాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు శంషాబాద్ మండల పాలమాకుల గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నందు ఏసిపి ట్రాఫిక్ శంషాబాద్ పి నాగభూషణం శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ మరియు ఎస్.ఐ రమేష్‌ధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు అందులో భాగంగా ట్రాఫిక్ నియమాలైన ఎడమ చేతి వైపు నడవడం హెల్మెట్ ధరించాలని తల్లిదండ్రులను ప్రోత్సహించటం త్రాగి వాహనాలు నడపొద్దని తల్లిదండ్రులకు చెప్పాలని మైనర్లు వాహనాలు నడుపుద్దని తదితర అంశాలపై అవగాహన కల్పించి తదంతరం వారిని పాలమాకులా రోడ్డుపై విద్యార్థులకు ట్రాఫిక్ విధులపై అవగాహన కల్పిస్తూ వారితో ట్రాఫిక్ డ్యూటీ ఎలా ఆపాలి తర్వాత జీబ్రా క్రాసింగ్ మీద పాదాచార్యులు వెళ్తున్నప్పుడు వాహనాలు నిల్పటం అదేవిధంగా విహెచ్ఎఫ్ సెట్ వాడకం వేగంగా ప్రయాణిస్తున్న వాహనాలను పై ట్యాబ్ ద్వారా ఫోటో తీసి చలాన్ జనరేట్ చేయటం లాంటి విషయాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.





# డాక్టరేట్ అందుకున్న మాస్టర్ బొబ్బిలి రెడ్డి

**మేడిపల్లి, విశాలభారతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చేతుల మీదుగా సన్మానం అందుకొన్న తైక్వాండో మాస్టర్ బొబ్బిలి రెడ్డ.పాండిచ్చేరిలో జరిగిన గౌరవ డాక్టరేట్ అవార్డుల కార్యక్రమం లో మార్షల్ ఆర్ట్స్ విభాగం లో గౌరవ డాక్టరేట్ అందుకున్న మాస్టర్ బొబ్బిలి రెడ్డి ని వారు కొనియాడారు.ఈ కాలం పిల్లలకి కరాటే వంటి క్రీడలు ఎంతో అవసరం అని అలాగే మన బుద్ధనగర్ సాయిబాబా టెంపుల్ గ్రౌండ్ లో ఎన్నో సంవత్సరాలుగా కరాటే నేర్చుకుంటున్న పిల్లలకి మరియు మాస్టర్ బొబ్బిలి రెడ్డి కి నా పూర్తి ప్రోత్సాహం మరియు సహకారం ఉంటుంది అని మేయర్ అమర్ సింగ్ తెలిపారు.

# పోషకాహారం తీసుకోవాలి

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

విద్యార్థులు పోషకాహారం తీసుకోవాలని శేరి లింగంపల్లి సిడిపిఓ కవిత తెలిపారు. బండ్లగూడ మున్సిపల్ లోని దర్గా ఖలీజ్ ఖాన్ ప్రాంతంలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం పోషణ మాసం కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండి విటమిన్లు, ప్రోటీన్లు ఉన్న మంచి పోషకాహారం తింటే ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. అనంతరం కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించిపోషణమాసం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు నీలవేణి, రేణుక తదితరులు పాల్గొన్నారు.






# 30.5 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**

హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ కాలనీ ఫేస్-2లో రూ.30.5 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్లను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. హయత్‌నగర్ డివిజన్ నగర శివారులో ఉండటంతో అభివృద్ధి పనుల్లో కొంత ఆలస్యం జరిగినా, గత నాలుగున్నర సంవత్సరాలుగా ఎన్నడూ లేని స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ప్రజల సహకారం, ఆశీస్సులతో రానున్న రోజుల్లో హయత్‌నగర్ డివిజన్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బొంగు రఘు గౌడ్, సద్గుణ రావు, మాజీ సర్పంచ్ దాసు గౌడ్, చంద్రయ్య గౌడ్, బొబ్బిలి శ్రీను, రాంరెడ్డి, మల్లయ్య గౌడ్, సైదచారి, శ్రీను, అశోక్, సంతోష్ రెడ్డి, అనిల్, రఘుమోహన్ రెడ్డి, రామలింగం గౌడ్, శివతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# బీసీల బంద్‌ను జయప్రదం చేయాలి

**తొర్రూ, -విశాలభారతి:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈనెల 18న నిర్వహించే బీసీ బంద్ ను జయప్రదం చేయాలని బీసీ సంఘాల జేఏసీ నాయకులు ముద్దసాని వెంకటేశ్వర్లు, సముద్రాల సోమయ్యలు కోరారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో బీసీ సంఘాల జేఏసీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జనాభాలో అరవై శాతం ఉన్న బీసీలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా అత్యల్ప జనాభా ఉన్న వారు రాజ్యమేలుతున్నారని, దీనికి కారణం బీసీలలో ఐకమత్యం లేకపోవడమేనని వారు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 8 దశాబ్దాలు కావొస్తున్నా బీసీలను రాజకీయంగా, సామాజికంగా ఎదగనివ్వకుండా రాజకీయ పార్టీలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవడం సరికాదన్నారు. కోర్టు తీర్పులను అధిగమించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు చీకటి రమేష్ గౌడ్, బి. అల్లా బాబు, దొనికెన కుమారస్వామి, కొండా వెంకన్న, కొదునూరి సధాకర్, కోట వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి బిక్షం గౌడ్, పైండ్ల రాజేష్, గట్టు కమలాకర్, పెండెం రమేష్, మిట్ట కోల లక్ష్మణ్, కస్తూరి పులేందర్, జలగం స్వామి గౌడ్, పంజాల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రాజగోపాల్ రెడ్డికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- డీసీసీ అధ్యక్షుని ఎంపిక
- మునుగోడులో అభిప్రాయ సేకరణ
- రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా నాయకులు
- తెలుగు రాష్ట్రాలలో పేరున్న నాయకుడు

**మునుగోడు, విశాలభారతి:**

సంఘటన సృజన్ అభియాన్ లో భాగంగా డీసీసీ అధ్యక్షుని ఎంపిక కొరకు నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల అభిప్రాయం తీసుకోవడానికి గురువారం మునుగోడుకు ఏఐసిసి మాజీ జనరల్ సెక్రటరీ బిశ్వ రంజన్ మహంతితో పిసిసి పరిశీలకులు వచ్చారు. మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలు నాయకులతో డిసిసి అధ్యక్షుని ఎంపికకు సంబంధించి అభిప్రాయాన్ని తీసుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క నాయకుడు ముఖ్య కార్యకర్త ఏఐసీసీ బీసీ ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,ఓసిలలో ఎవరిని డిసిసి అధ్యక్షులుగా ఎంపిక చేసిన మా మద్దతు ఉంటుందని,దాంతోపాటు అధిష్టానం మునుగోడు నియోజకవర్గానికి ఇచ్చిన కమిట్మెంట్



కూడా నిలబెట్టుకోవాలని కుండ బద్దలు కొట్టినట్టు ఏకవాఖ్య తీర్మానాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కొందరు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో వున్నపుడు రాజగోపాల్ రెడ్డి పార్టీని బ్రతికించారని గుర్తు చేశారు. 2009 నుండి ఈరోజు వరకు ప్రతిపక్షాలకు ఎదురొడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను నిలబెడుతున్నాడని,మొన్నటికి మొన్న ఎంపీ ఎన్నికల్లో ఎవరికీ తెలియని అభ్యర్థిని ఎంపీగా గెలిపించి సత్తా చాటాడని అన్నారు..ఎంపీగా గెలిపించి వస్తే మంత్రి పదవి ఇస్తానని అధిష్టానం హామీ ఇచ్చి హామీను నిలబెట్టుకోలేదన్న విషయాన్ని ఏఐసిసి మాజీ జనరల్ సెక్రెటరీకి తెలిపారు. మంత్రి పదవి ఇచ్చి మాట తప్పిన విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని పలువురు ముఖ్య నాయకులు తమ ఆవేదనను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.. రాజగోపాల్ రెడ్డి రెండు తెలుగు రాష్ట్రాలలో పేరున్న నాయకుడని,ఆయన స్థాయికి మంత్రి పదవి చిన్నదని,ఇంకా పెద్ద పదవులు అధిష్టించే సత్తా ఉన్న నాయకుడని విశ్వరంజన్ మహంతి కొనియాడారు. ఖచ్చితంగా మీ ఆవేదనను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని,మీ ఓపికకు తగ్గ ప్రతిఫలం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో క్రేజీ ఫాలోవర్స్ ఉన్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి ,ఆయనకు అధిష్టానం ఇచ్చిన హామీని నిలబెట్టాలని ఏఐసిసి ప్రతినిధి ద్వారా రిపోర్ట్ పంపిస్తామని ఎమ్మెల్సీ,ప్రస్తుత డిసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ అన్నారు. ఈ సమావేశంలో ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రెటరీ బిశ్వరంజన్ మహంతితోపాటు ఎమ్మెల్సీ శంకర్ నాయక్,పీసీసీ పరిశీలకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు,నియోజకవర్గ వ్యాప్త ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్యాన్సర్ బాధితులకు అండగా ముజీబ్

**హైదరాబాద్, విశాలభారతి:**

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు రూ.21,000 చెక్కును అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ తరఫున ట్రస్ట్ చైర్మన్, టి.ఎన్. జి. ఓ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సైనీ ముజీబ్ ఈ రోజు క్యాన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ బెంజమైన్ అందజేశారు. ఈ ఆర్థిక సహాయం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు అవసరమైన సహాయాన్ని అందించడానికి ట్రస్ట్ చేపట్టిన నిరంతర సేవా కార్యక్రమాల భాగంగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ.. అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ సమాజంలోని బలహీన వర్గాల కోసం ఆరోగ్య, విద్య, సేవా రంగాల్లో సహాయం అందిస్తూ ముందంజలో ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ. హైదరాబాదు జిల్లా సెక్రటరీ శ్రీ కూరడి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్, కాన్సర్ హాస్పిటల్ నర్సింగ్ సూపర్డెంట్ పుష్పలత, టి.ఎన్.జి.ఓ,సెంట్రల్ స్పోర్ట్స్ సెక్రటరీ శంకర్, టి. ఎన్. జి. ఓ యూనియన్ హైదరాబాద్ ఎక్సిక్యూటివ్ కమిటీ సభ్యుడు శ్రీధర్ , క్యాన్సర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షుడు శివకుమార్ కార్యదర్శి శేఖర్ సభ్యుడు శ్రీ సాయి , హరీష్ ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ తొర్రూరు మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక

**తొర్రూర్, విశాలభారతి:**

తొర్రూర్ పట్టణ కేంద్రం లోని స్థానిక టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో నాగమల్లయ్య అధ్యక్షతన తొర్రూరు మండల మహాసభ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కే యాకూబ్ ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ పరిశీలకులుగా హాజరయ్యారు.తదనంతరం ఎన్నికల అధికారి టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే యాకుబ్ 2025 26 విద్యా సంవత్సరానికి నూతన మండల కమిటీకి ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు.అధ్యక్షులుగా ఎండి రఫీ, ప్రధాన కార్యదర్శిగా చైతన్య,ఉపాధ్యక్షులుగా మల్లయ్య,రాధాదేవి, కోశాధికారిగాయాకేందర్, కార్యదర్శులుగా శంకర్, మహేందర్, మమత ఆడిట్ సాదియా సుల్తానా,ఆడిట్ కమిటీ సభ్యులు స్రవంతి,మౌనిక,పల్లవి అకాడమిక్ కన్వీనర్ రాయ



లు,మహిళా కమిటీ కన్వీనర్ శోభ,క్రీడా కమిటీ కన్వీనర్ రాజు ఎన్నిక అయ్యారు.వీరికి కమిటీ తరుపున శుభాకాంక్షలు తెలిపారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ

**దేవరప్పుల, విశాలభారతి:**

మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఈరోజు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోలి చిన్న ఉప్పల్ రెడ్డి కూతుర్లు సంకీర్తన కార్తీక్ రెడ్డి సింధు సందీప్ రెడ్డి, విద్యార్థులకు 30000 రూ"లు విలువచేసే షూలు,నోట్ బుక్స్, అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న గారు అధ్యక్షత వహించగా పలువురు వక్తలు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోలి చిన్న ఉప్పల్ రెడ్డి ,ప్రతినిధులు మర్రి పట్టాభిరామిరెడ్డి,బూత్కూర్ అశోక్ రెడ్డి, ఈదునూరి నరసింహారెడ్డి, ఈదునూరి రామచంద్ర రెడ్డి, గడ్డం సత్యనారాయణరెడ్డి, , ఉపాధ్యాయులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**దేవరుప్పల, విశాలభారతి:**

మండలం సింగరాజు పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల పదోన్నతిపై నిడిగొండ ఉన్నత పాఠశాలకు వెళ్లిన అంబటి అంజయ్య, డిప్యూటేషన్ పై పనిచేసి తన మాతృ పాఠశాలకు వెళ్లిన చైతన్య, పాఠశాల ఉపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తల్లిదండ్రుల పక్షాన ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం హెచ్ఎం మాధవి అధ్యక్షతన ఏర్పాటు చేయగా, అంబటి అంజయ్య మాట్లాడితూ, ఉపాధ్యాయులు విద్యార్థి కేంద్రంగా పాఠ్యాంశాలను బోధించాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల అంకిత భావంతో పనిచేసి వారికి కావలసిన సామర్థ్యం సాధన జీవన నైపుణ్యాలు బోధించే పాఠాలు విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా బోధించి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని, ఆకాంక్షించారు. కార్యక్రమంలో హరిజన కాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కుల అంజయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నోముల పద్మ, ఎస్ఎంసి మాజీ చైర్మన్ తాళ్లపల్లి ఐలయ్య, ఉపాధ్యాయులు దిలీప్ రెడ్డి, సునీత, శ్రావణి, లతోపాటు సోమలక్ష్మి, సోమక్క, యాదగిరి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి జాగా విషయంలో వివాదం

- కత్తితో దాడి చేసిన తమ్ముడు
- వదిన మృతి.. అన్న పరిస్థితి విషమం

**నల్లబెల్లి , విశాలభారతి:**

మండలంలోని కొండాపురంలో విషాదం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన మేరగుత్తి రమేష్, సురేష్ అన్నదమ్ములు. బుధవారం రాత్రి రమేష్ తన తల్లి సమ్మక్కతో ఇంటి జాగా పంచాలని గొడవపడ్డాడు. ఈక్రమంలో తమ్ముడు సురేష్ మధ్యలో జోక్యం చేసుకుని "అమ్మతో ఎందుకు గొడవ పడుతున్నావు, నేను నీకు ఇచ్చిన రూ.10 వేలు ఇంకా తిరిగి ఇవ్వలేదు" అని అన్నతో వాగ్వాదానికి దిగాడు. మాటామాటా పెరిగి కోపోద్రిక్తుడైన సురేష్ ఇంట్లో ఉన్న కత్తితో అన్న రమేష్ పొట్ట, వీపులో పొడిచాడు. అడ్డుకోబోయిన వదిన స్వరూపను కత్తితో ఛాతి భాగంలో పొడిచాడు.

# నాగోల్‌లో గృహిణి అదృశ్యం

**పోలీస్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బుల్ జానీ**

**పెద్ద అంబర్పేట్ , విశాలభారతి:**

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపూర్ కాలనీకి చెందిన ఒక గృహిణి అదృశ్యమయ్యిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు దర్యాప్తు చేపట్టారు ఈ కేసు ఫిర్యాదు స్వీకరించిన వ్యక్తి కందుల బాలరెడ్డి (42), పెయింటింగ్ వర్కర్, తన భార్య కందుల సంతోషి (35) అక్టోబర్ 9న రాత్రి కుటుంబ విషయాలపై చిన్న తారుమారు తర్వాత ఇంటిని వదిలి వెళ్లి, తిరిగి రాక పోవడం వల్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు.నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బుల్ జానీ తెలిపారు.అక్టోబర్ 10వ తేదీ సాయంత్రం, ఫిర్యాదు దారుడి కుమార్తె ఇంటికి వచ్చినప్పుడు తాళం వేసిన ఇంటిని చూసి ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు తక్షణమే కేసు నమోదు చేసి, మహిళ అదృశ్యమైందని కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. ఎత్తు 5.5 అడుగులు, గోరువర్ణం, పొడవుగా ముఖం, తెలుగు మాట్లాడే మహిళ ఇన్స్పెక్టర్ జానీ పేర్కొన్నారు, ఫిర్యాదు మేరకు క్రైమ్ నం.744/2025 ఉంచి



తక్షణమే దర్యాప్తు చేపట్టాం. సమీప ప్రాంతాల్లో, బంధువులు, స్నేహితులను విచారిస్తూ మరింత సమాచారం సేకరిస్తున్నాం అని తెలిపారు.ఇప్పటికే పోలీసులు పరిసర ప్రాంతాల్లో తదీ, ఫిర్యాదుదారుడి సహాయంతో గృహిణిని వెతికే చర్యలు చేపట్టారని, ఏదైనా సమాచారం వస్తే నేరుగా తమకు అందిస్తారని ఇన్స్పెక్టర్ జానీ తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలి



- తెలంగాణ బందును విజయవంతం చేయాలి
- టిపిటిఎల్ఎఫ్

**తిరుమలగిరి,విశాలభారతి :**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచే వరకు బిసి ఉద్యమాలు ఆగవని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్ ఫోరం తిరుమలగిరి మండల అధ్యక్షుడు పందిరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కిరణ్, గౌరవాధ్యక్షుడు పాల బిందెల శేఖర్ లు అన్నారు . తిరుమలగిరిలోని తిరుమల సహకార జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ ఏకగ్రీవంగా శాసనసభలో తీర్మానం చేసి చట్టం అమలు కోసం గవర్నర్, రాష్ట్రపతి వద్దకు పంపించి సుమారు 6 మాసాలు దాటిన బీసీల రిజర్వేషన్ చట్టాన్ని పట్టించుకోకుండా కాలయాపన చేస్తూ బీసీల అభివృద్ధిని అడ్డుకుంటూ బీసీలను వెనకబాటుతనానికి గురిచేశారని అన్నారు . బీసీలు కొన్ని దశాబ్దాలుగా అనేక ఇబ్బందులకు గురవుతూ విద్య, ఆర్థిక,ఉద్యోగ అవకాశాలు లేకుండా దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నారని అన్నారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి రిజర్వేషన్ బిల్లును చట్టబద్ధత చేయాలని, ఈనెల 18న బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే బందుకు టీపిటిఎల్ఎఫ్ ద్వారా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో కోశాధికారి బిక్షం, కృష్ణ తదితర ఉపాధ్యాయ అధ్యాపకులు పాల్గొన్నారు.

# మహిళలను సన్మానించిన కల్వకుంట్ల కవిత



**జనగాం, విశాలభారతి:**

గత కొద్ది రోజుల క్రితం సమస్యాత్మక ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్లో నీ పహేల్గంలో బతుకమ్మ ఆడిన బాలాజీ టూర్ గ్రూప్ మహిళలను మరియు వారి కుటుంబ సభ్యులను తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి తెలంగాణ రుచులతో కూడిన వంటకాలను సిద్ధం చేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ పహేల్గాం వెళ్లాలంటేనే భయపడే ప్రస్తుత పరిస్థితులలో, ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా వెళ్లి, అక్కడ బస చేసి, అక్కడ స్థానిక పూలను సేకరించి బతుకమ్మ పేర్చి సద్దుల బతుకమ్మ ఆడటం అనేది చాలా గొప్ప విషయమని కొనియాడారు. బాలాజీ టూర్ గ్రూప్ సభ్యు లు గతంలో మైసూర్, కేరళ, ఊటీ, కన్యాకుమారి మొదలైన ప్రాంతాలలో బతుకమ్మ ఆడారని వీరిని మెచ్చుకున్నారు. తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మను అన్ని రాష్ట్రాలకు విస్తరింపజేస్తున్న బాలాజీ టూర్ గ్రూప్ సభ్యులను ప్రత్యేకంగా కొనియాడారు . ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.కవితక్కతో సన్మానం పొందిన వారిలో దేవరుప్పుల మండలం నుండి బుర్ర రమేష్ లలిత, శివగారి కిరణ్ కుమార్ రజిని, మరియాల రమేష్ మంజుల, పాశికంటి యాదగిరి సుజాత, గైని శంకర్ ఉపేంద్ర,దేశబోయిన రామన్న గీతాంజలి,పసునూరి సోమరాజు మంజుల,భోంపల్లి సంతోష్ సుజాత, గుణవర్ధన్ పద్మ పాల్గొన్నారు.



# విద్యార్థులు సన్మార్గంలో నడవాలి

**సికింద్రాబాద్, విశాలభారతి:**

నైట్ యాంగిల్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ వారు గురువారం ఇంద్రనగర్ రోడ్ నెంబర్ 3 లోగల కమిటీ హాల్ లో విద్యార్థుల యొక్క రక్షణ కొరకు అవగాహన సమావేశమును నిర్వహించారు. రెయిన్బో సొసైటీ వారు నిర్వహించిన సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్. చిలకలగూడ ఎస్ ఐ చంద్రయ్య పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు సొంత రక్షణ ఏ విధంగా చేసుకోవాలో బాల్య వివాహాలను నిరోధించే విధంగా అందరూ కూడా జరగకుండా చట్టాన్ని ఆశ్రయించాలని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై చంద్రయ్య వివరించడం జరిగింది. రవి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలకు సెల్ఫోన్లకు దూరంగా ఉంచాలని అంతేకాకుండా విద్యార్థి యొక్క నడవడికని గమనిస్తూ వారి యొక్క స్నేహాన్ని కూడా ఎవరితో తిరుగుతున్నారని గమనించాలని ఈ యొక్క బడిలో 50 మంది పేద విద్యార్థులు విద్యని అభీస్తున్నారని వారందరికీ స్వచ్ఛంద సంస్థల ద్వారా చదువుకు ఉపయోగపడే సామాగ్రిని అందిస్తామని. యువత సన్మార్గంలో నడవాలని రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం ఇన్చార్జ్ ఝాన్సీ ఆధ్వర్యంలో జరగగా సమావేశంలో కోఆర్డినేటర్ కళావతి, అధ్యాపకురాలు మౌనిక,మంజుల, బిజెపి నాయకులు ఎన్ఎస్ అజయ్ నాయుడు, పద్మారావు, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు మరో ముందడుగు

- రూ. 90 కోట్లు మంజూరు
- సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ కృతజ్ఞతలు

**వరంగల్ , విశాలభారతి:**

మామునూరు ఎయిర్‌పోర్ట్ పనుల్లో మరో అడుగు ముందుకుపడింది. అభివృద్ధి పనులకు ఈ ఏడాది జూలై 28న రూ.205కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం, గురువారం మరో రూ.90 కోట్లు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఎంపీ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మామునూరు ఎయిర్‌పోర్ట్ విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, రన్‌వే పొడిగింపు, లైటింగ్, సెక్యూరిటీ ఫెన్సింగ్ వంటి కీలక పనుల కోసం ప్రభుత్వం రూ.90 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిందన్నారు. ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో మరో అడుగు ముందుకు పడిందన్నారు. వరంగల్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆకాంక్షలకు ఈ నిర్ణయం ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. వరంగల్ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# 'క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్' రూల్స్ పాటించాలి

**కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ, విశాలభారతి:**

జిల్లాలోని ప్రైవేట్ క్లినిక్ లు, ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. కలెక్టరేట్ లో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ , రిజిస్టరింగ్ అథారిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. డీఎంహెచ్వో అప్పయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐఎంఏ, తానా, గైనకాలజిస్ట్ అసోసియేషన్, డెంటల్, ఆయుర్వేదిక్, హోమియో, యునాని, ఫిజియోథెరపీ అసోసియేషన్ల ప్రతినిధులతో ప్రభుత్వ నిబంధనల మేరకు క్లినిక్‌లు, ఆసుపత్రుల ఏర్పాటు, నిర్వహణ, అనుమతులు, ఫీజుల పట్టిక, ఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆసుపత్రులు, క్లినిక్ లు నిర్వహించవద్దని, చట్టం నియమాలకు అనుగుణంగా నిర్వహణకు అసోసియేషన్లు సహకరించాలని కోరారు. ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద పార్కింగ్ సమస్యలపై తరచుగా ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. సరైన పార్కింగ్ స్థలం ఉండేలా యాజమాన్యాలు చూసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సి సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే ఆసుపత్రులకు అనుమతులు లభిస్తాయని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్ విజయ్ చందర్ రెడ్డి, గైనకాలజిస్ట్ ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీలక్ష్మి,





రాధిక, ఐడీఏ అధ్యక్షుడు ప్రీతం రెడ్డి, ఆయుర్వేదిక్ అసోసియేషన్ ప్రతినిధి రవీందర్, హోమియో అసోసియేషన్ ప్రతినిధి సుధాకర్ రావు, ఫిజియోథెరపీ అసోసియేషన్ ప్రతినిధి సురేష్ కుమార్, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న కుమార్, డెమో అశోక్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
హైదరాబాద్
శుక్రవారం
17 అక్టోబర్ 2025
CINEMA


# తెలుగులో సన్నీ మూవీ

సన్నీ లియోన్ ప్రధాన పాత్రలో అఖిరా డ్రీమ్ క్రియేషన్స్ బ్యానర్ మీద శ్రీదేవి మద్దాలి, రమేష్ మద్దాలి నిర్మించిన చిత్రం 'త్రిముఖ' సన్నీ లియోన్‌తో పాటుగా యోగేష్ కల్లె, అకృతి అగర్వాల్, CID ఆదిత్య శ్రీవాస్తవ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రాజేష్ నాయుడు దర్శకత్వంలో ఐదు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించారు.ఈ సినిమా కాన్సెప్ట్ చెబుతూ ఈ నెల 18న టీజర్ రిలీజ్ చేయబోతున్నారు. 'దాదాపు 14 కోట్లతో భారీ స్థాయిలో నిర్మించబడిన ఈ ప్రాజెక్ట్ క్వాలిటీ విషయంలో మేకర్స్ ఎక్కడా కాంప్రమైజ్ కాలేదని, విజువల్ వండర్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నామని మేకర్స్ తెలిపారు. అక్టోబర్ 18న టీజర్‌తో పాటుగా, రిలీజ్ డేట్‌ని కూడా ప్రకటించ బోతున్నామన్నారు. త్రిముఖ' జర్నీ మాకెంతో ప్రత్యేకం. ఐదు భాషల్లో సినిమాను నిర్మించడం అనేది మామూలు విషయం కాదు. అక్టోబర్ 18న విడుదలయ్యే టీజర్‌తో మేం ఎలాంటి ప్రపంచాన్ని సృష్టించామో అందరికీ తెలుస్తుంది. డిసెంబర్‌లో గ్రాండ్ థియేట్రికల్ విడుదల కోసం మేం ప్రయత్నాలు చేస్తున్నాం' అని దర్శకుడు చెప్పారు.





# రూట్ మార్చిన మాస్ మహారాజ్



మాస్ మహారాజా రవితేజ చేతిలో ఇప్పుడు నాలుగు సినిమాలు ఉన్నాయి. ఒకటి విడుదలకు సిద్ధంగా ఉండగా, మరొకటి సెట్స్ మీద ఉంది. మరో రెండు సినిమాలను రవితేజ లైన్ లో పెట్టి ఉంచాడు. ఇవన్నీ డిఫరెంట్ జానర్స్ చిత్రాలు కావడం విశేషం.మాస్ మహారాజా రవితేజ కు సాలీడ్ హిట్ పడి చాలా కాలమే అయ్యింది. చిరంజీవితో కలిసి రవితేజ నటించిన 'వాల్తేరు వీరయ్య' తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ ను రవితేజ చూడలేదు. అయితే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు మాత్రం రవితేజ చేసేస్తున్నాడు. అక్టోబర్ 31న రవితేజ 75వ చిత్రం 'మాస్ జాతర'జనం ముందుకు రాబోతోంది. 'ధమాకా' తర్వాత శ్రీలీల మరోసారి ఈ సినిమాలో రవితేజతో జోడీ కట్టింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పాటలు బాగానే అలరిస్తున్నాయి. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాతో రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇది యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ కు చెందిన సినిమా.

# జటాధర' కోసం గ్లోబ్ ట్రాటర్!

మన టాలీవుడ్ నవ దళపతి సుధీర్ బాబు హీరోగా బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా సాలిడ్ రోల్ లో దర్శకులు వెంకట్ కళ్యాణ్ అలాగే అభిషేక్ జైస్వాల్ లు తెరకెక్కించిన సాలిడ్ చిత్రమే "జటాధర". ఇది కూడా ప్రస్తుతం కొనసాగుతున్న డివోషనల్ టచ్ సూపర్ నాచురల్ థ్రిల్లర్ గా తెరకెక్కిస్తుండగా రీసెంట్ గానే ఒకో సాంగ్ ని కూడా మేకర్స్ రిలీజ్ చేస్తూ వచ్చారు. మరి ఈ చిత్రం నుంచి అవైటెడ్ ట్రైలర్ అయితే రిలీజ్ చేసేందుకు రంగం సిద్ధం అయ్యింది. అయితే ఈ ట్రైలర్ కోసం సూపర్ స్టార్ ది గ్లోబ్ ట్రాటర్ మహేష్ బాబు ముందుకొచ్చారు. దీనితో రేపు అక్టోబర్ 17న రిలీజ్ చేస్తున్నట్టుగా ఇప్పుడు మేకర్స్ కన్ఫర్మ్ చేయడంతో ఘట్టమనేని ఫ్యాన్స్ లో కొత్త ఉత్సాహం వచ్చింది. ఇక ఈ చిత్రానికి రాయిస్ అండ్ జైన్ – సామ్ లు సంగీతం అందించగా ఉమేష్ కుమార్ బన్సాల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ ఆరోరా, శిల్పా సింఘాల్ మరియు నిఖిల్ నందా లు నిర్మాణం వహించారు. అలాగే ఈ నవంబర్ 7న సినిమా రిలీజ్ కి రాబోతుంది.



# అక్కడ సాలిడ్ స్టార్ట్ తో 'డ్యూడ్'

కోలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా మమిత బైజు అలాగే హీరోయిన్ నేహా శెట్టి మరో హీరోయిన్ గా దర్శకుడు కీర్తిశ్వరన్ తెరకెక్కించిన అవైటెడ్ యూత్ ఎంటర్టైనర్ చిత్రమే "డ్యూడ్". మంచి అంచనాలు తెలుగు, తమిళ్ లో సెట్ చేసుకున్న ఈ సినిమాకి ఒక సాలిడ్ స్టార్ట్ యూఎస్ మార్కెట్ లో దక్కింది అని చెప్పవచ్చు. అక్కడ ఆల్రెడీ కేవలం ప్రీ సేల్స్ తోనే ఈ చిత్రం ఏకంగా లక్ష డాలర్స్ గ్రాస్ ని సొంతం చేసుకొని అదరగొట్టింది. దీనితో డ్యూడ్ కి మాత్రం అక్కడ మంచి స్టార్ట్ తో మొదలు అయ్యింది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందించగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే. అలాగే ఈ దీపావళి కానుకగా ఈ చిత్రం అక్టోబర్ 17న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. మరి ఈ సినిమాతో ప్రదీప్ మరో హిట్ ని తన ఖాతాలో వేసుకుంటాడో లేదో చూడాలి.



# బ్యాక్‌లెస్‌గా.. మన్మధుడు భామ!

నాగార్జున మన్మధుడు భామ అన్షు మరోసారి రెచ్చిపోయింది. అప్పుడెప్పుడో 20 సంవత్సరాల క్రితం రెండు మూడు సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ సడన్గా పెళ్లి చేసుకుని విదేశాలలో సెటిల్ అయింది. ఆపై అన్షుకు ఇద్దరు పిల్లలు పుట్టడం వారికి 15 సంవత్సరాల వయసు కూడా రావడం చకచకా అయిపోయాయి. తిరిగి ఈ సంవత్సరం సందీప్ కిషన్ మజాకా సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు చేతిలో లేకున్నా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటోంది. పైపెచ్చు పద్ధతైన, పక్కింటి అమ్మాయి తరహా పాత్రలతో ఫ్యామిలీ ఆడియన్స్‌కు బాగా దగ్గరైన అన్షు ఇప్పుడు గేర్ మార్చి వీక్షకులకు షాక్ ఇస్తుంది. అందాల గేట్లకు తెర లేపుతూ హీరోయిన్లు కూడా పనికి రారు అనేలా అంగాంగ ప్రదర్శనలతో ఖంగుతినిపిస్తోంది. నిన్న మొన్నటి వరకు దుబాయ్‌లో విలాసవంతమైన రిసార్ట్‌లో ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసిన ఈ సుందరి నిత్యం వేసి బికినీ వేయకుండా చూసే వారికి కనులవిందు గావించింది.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.